హరీశ్‌రావును కలిసిన బీఆర్‌ఎస్ నేత

పెద్దఅంబర్‌పేట, మే 10 :మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావును శుక్రవారం సిద్దిపేట లోని క్యాంపు కార్యాలయంలో బీఆర్‌ఎస్ పార్టీ అబ్దుల్లాపూర్‌మెట్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు నల్లోల పాండు కలిశారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి తీసుకోవా ల్సిన చర్యలపై హరీశ్‌రావు పలు సూచనలు చేసినట్టు పాండు తెలిపారు. ఎంపీ ఎన్ని కల్లో మరింత కష్టపడి పనిచేయాలని హిత బోధ చేసినట్టు వెల్లడించారు.

బీఆర్‌ఎస్‌ను గెలిపించాలి

ఇబ్రహీంపట్నంరూరల్, మే 10 : బీఆ ర్‌ఎస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేశ్ కారు గుర్తుకు ఓటువేసి అధిక మెజా ర్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయ కుడు ప్రశాంత్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్ర వారం ఇబ్రహీంపట్నం బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ గెలిచాక గ్రామాల్లో తాగునీటి కష్టాలు, కరెంటు కష్టాలు ప్రారంభమయ్యా యని గుర్తుచేశారు. కాంగ్రెస్, బీజేపీలకు ఓటు ద్వారా గుణపాఠం చెప్పాలన్నారు.

కంటైనర్ ఢీకొని మహిళ మృతి

- మరో చిన్నారికి తీవ్ర గాయాలు

కొత్తూరు, మే 10: కంటైనర్ ఢీకొని ఓ మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. ఒక పాపకు తీవ్ర గాయాలయ్యాయి. మరో వ్యక్తికి రక్త గాయాలు అయ్యాయి. ఈ సంఘటన కొత్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పెంజర్ల బైపాస్ వద్ద శుక్రవారం ఉదయం జరిగింది. కొత్తూరు సీఐ నరసింహారావు వివరాల ప్రకారం.. అంబర్‌పేటకు చెందిన సయ్యద్ ఉమర్, తన చిన్నమ్మ నజియాబేగం(28), ఆమె కూతురు మహీన్ (8) బైక్‌పై అంబర్‌పేట నుంచి వారి అమ్మమ్మ ఊరు చుక్కంపేటకు గంధం ఉత్సవానికి వెళ్తున్నారు. పెంజర్ల బైపాస్ నుంచి షాద్‌నగర్ వైపు వెళ్తుండగా ఓ కంటైనర్ అతివేగంగా వచ్చి బైక్‌ను ఢీకొట్టింది. దీంతో నజియా బేగం కిందపడి తల పగిలి అక్కడికక్కడే మృతి చెందింది. పాప మహీంకు తీవ్ర గాయాలయ్యాయి. సయ్యద్ ఉమర్‌కు రక్త గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం షాద్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కంటైనర్ డ్రైవర్ సంఘటనా స్థలం నుంచి పారిపోయాడు. సయ్యద్ ఉమర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

నందిగామలో ప్రచారం నిర్వహిస్తున్న జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేశ్, బీఆర్‌ఎస్ నాయకులు



షాద్‌నగర్‌టౌన్: కారుగుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజ్

గ్యారెంటీల అమలెప్పుడు?

- సీఎం సమాధానం చెప్పాలి
- బీఆర్‌ఎస్ పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జి దూదిమెట్ల బాల్‌రాజుయాదవ్
- షాద్‌నగర్ నియోజకవర్గంలో ఎంపీ అభ్యర్థికి మద్దతుగా బీఆర్‌ఎస్ ప్రచారం

కొత్తూరు : ఎస్‌బీపల్లిలో ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొన్న దూదిమెట్ల బాల్‌రాజ్‌యాదవ్

కొత్తూరు, మే 10: ఆరు గ్యారెంటీలు ఎక్కడ అమలు చేశారో సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని బీఆర్‌ఎస్ పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జి దూదిమెట్ల బాల్‌రాజ్‌యాదవ్ డిమాండ్ చేశారు. మహబూబ్‌నగర్ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీని వాస్‌రెడ్డికి మద్దతుగా కొత్తూరు మున్సిపాలిటీ, మండల వ్యాప్తంగా బీఆర్‌ఎస్ నాయకులు శుక్రవారం పెద్ద ఎత్తున ఎన్ని కల ప్రచారం నిర్వహించారు. కొత్తూరు మండలంలోని సిద్దా పూర్, ఎస్‌బీపల్లిలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మెండె కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమా వేశంలో దూదిమెట్ల బాలరాజు యాదవ్ పాల్గొన్నారు. పెంజ ర్లలో మండల ఉపాధ్యక్షుడు దామెదర్‌రెడ్డి అధ్వర్యంలో, మల్లా పూర్ తండా మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో, గూడూరులో మాజీ సర్పంచ్ బ్యాగరి సత్తయ్య ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిం చారు. సమావేశంలో దూదిమెట్ల బాల్‌రాజ్ యాదవ్ మాట్లా డుతూ నోటిఫికేషన్లు ఇవ్వకుండా ఉద్యోగాలు ఇచ్చిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఎద్దేవా చేశారు. కార్యక్ర మంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారా యణ, నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్ బాలయ్య, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు రెడ్యానాయక్; అశోక్‌యాదవ్, మహేందర్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు. కొత్తూరు మున్సిపాలిటీ అధ్యక్షురాలు భగవద్గీత ఆధ్వర్యంలో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. పెంజర్లలో ఇంటింటికీ ప్రచారంలో నాయ కులు దేశాల జైపాల్, మాజీ సర్పంచ్ వన్నం బాల్‌రాజ్, దేశాల భీమయ్య, వన్నం శేఖర్ పాల్గొన్నారు. మల్లాపూర్ తండాలో లభ్యానాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ డోలి రవీందర్, కౌన్సి లర్లు కొస్గి శ్రీనివాసులు, సోమ్లానాయక్, నాయకులు శ్రీనివా స్‌గౌడ్, గోవింద్‌రెడ్డి, ఓంప్రకాశ్‌చారి, శ్రీను పాల్గొన్నారు.

గులాబీ జెండా ఎగరాలి

నందిగామ : పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగు రవేయాలని జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేశ్ అన్నారు. నందిగామ మండల కేంద్రంలో శుక్రవారం బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి శ్రీని వాస్‌రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్య క్రమంలో రాంరెడ్డి, సురేశ్, జిల్లెల జనార్దన్‌రెడ్డి, విక్రంశర్మ, కొమ్ము వెంకటయ్య, పెంటయ్యగౌడ్, కృష్ణయ్య, బాల్‌రెడ్డి, నర్సింహ, వెంకటయ్య, ఎర్రగారి స్వామి, సురేందర్, రాజు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్‌రూరల్ : ఫరూఖ్‌నగర్ మండలంలోని రాయికల్ గ్రామంలో నిర్వహించిన ఇంటింటి ప్రచారానికి విశేష స్పందన లభించింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 100 రోజులు దాటినా ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదన్నారు. కారు గుర్తుకు ఓటు వేయాలని, కాంగ్రెస్, బీజేపీలకు బుద్ధి చెప్పాల న్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్‌రెడ్డి, బక్కన్న యాదవ్, బీఆర్‌ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

మన్నె శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించండి

షాద్‌నగర్‌టౌన్ : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలుపించాలని మున్సిపల్ వైస్ చైర్మన్ ఎంఎస్ నటరాజ్ ఓటర్లను కోరారు. మున్సిపాలిటీలోని 16వ వార్డులో శుక్రవారం కో-ఆప్షన్ సభ్యుడు ఒగ్గు కిశోర్‌తో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆరు గ్యారెం టీల హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏ ఒక్క హామీని అమలు చేయకుండా ప్రజలను మోసం చేసింద న్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

షాద్‌నగర్ రూరల్ :ఇంటింటి ప్రచారంలో బీఆర్‌ఎస్ నాయకులు

బసవేశ్వరుడి జీవితం ఆదర్శం

- ఎమ్మెల్యేలు కాలె యాదయ్య, వీర్లపల్లి శంకర్

చేవెళ్లలో బసవేశ్వరుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

షాద్‌నగర్‌టౌన్, మే 10: మనుషు లంతా ఒక్కటే అని చాటి చెప్పిన మహనీ యుడు బసవేశ్వరుడని, ఆయన అందరికీ ఆదర్శప్రాయుడని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మున్సిపాలిటీలోని మల్లికార్జున కాలనీలో వీరశైవ సమాజం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన బసవ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని బసవేశ్వరుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లుల ర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, మాజీ చైర్మన్ విశ్వం, కౌన్సిలర్లు ప్రతాప్‌రెడ్డి, ఈశ్వర్ రాజు, వీరశైవ సమాజం అధ్యక్షుడు ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి పట్వారి శ్రావణ్ కుమార్, నాయకులు బస్వం, సంతోష్‌కు మార్, శివకుమార్, రమేశ్, ఫణికుమార్, రాజేశ్వర్, శరణప్ప, రమేశ్, మల్లికార్జున్, సర్వేశ్వరప్ప, అమర్నాథ్, ఆనంద్, ప్రవీణ్ పాల్గొన్నారు.

నందిగామ : మండల కేంద్రంలో బసవే శ్వర స్వామి జయంతిని ఘనంగా నిర్వహిం చారు. నందిగామలోని బసవేశ్వర స్వామి విగ్రహానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్‌గౌడ్ పూలమలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీ టీసీలు కొమ్ముకృష్ణ, కుమారస్వామిగౌడ్, షాద్‌నగర్ వీరశైవ సమాజం గౌరవ అధ్య క్షుడు బస్వం, అధ్యక్షుడు చంద్రశేఖర్, నాయ కులు రాంరెడ్డి, బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

మంచాల : విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

మంచాల : బసవేశ్వర స్వామి జయంతి సందర్భంగా మంచాలలో ఉన్న ఆయన విగ్ర హానికి వీరశైవ లింగాయత్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సెంట్రల్ కమిటీ సభ్యుడు శెట్టి శివకుమార్, మండల అధ్యక్షుడు శేఖరప్ప, గౌరవ అధ్య క్షుడు భిక్షపతి, ప్రధాన కార్యదర్శి హరీశ్, నాయకులు రాజప్ప, పెంటప్ప, పరమేశ్, నాగభూషణ్, శేఖర్, నాగప్ప, పెంటప్ప, సతీశ్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కడ్తాల్ : మండల కేంద్రంలో వీరశైవ లింగాయత్-లింగ బలిజ సమాజం ఆధ్వ ర్యంలో హన్‌మాన్‌ఘఢ్ వద్ద గల బసవేశ్వ రుడి విగ్రహం వద్ద జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వీరశైవ లింగాయత్-లింగ బలిజ సంఘం జిల్లా అధ్యక్షుడు మిర్యాణం అనిల్‌కుమార్, మండ లాధ్యక్షుడు చాట్ల సర్వేశ్వర్, మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, ఆర్‌వీఎల్‌ఎల్‌బీఎస్ కేంద్ర, రాష్ట్ర కమిటీ సభ్యులు శెట్టి శివకు మార్, దినేశ్‌పాటిల్, కర్నె రాజశేఖర్, విశ్వ నాథ్, ఆనందప్ప తదితరులు పాల్గొన్నారు.

షాబాద్ : బసవేశ్వరుని జయంతిని మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతి థిగా రాష్ట్ర హాకీ చైర్మన్ కొండా విజయ్‌కు మార్ హాజరయ్యారు. బసవేశ్వరుని విగ్రహా నికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ జడల రాజేందర్‌గౌడ్, మాజీ సర్పంచ్ వెంకట్‌యాదవ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, వీరశైవ లింగాయత్ సమాజం సభ్యులు లింగప్ప, శ్రీకరప్ప, మలికార్జున్, రవికుమార్, దండు రాహుల్‌గుప్తా పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నంలోని చెరువుకట్టపైగల బసవేశ్వరుడి విగ్రహానికి పూలమాలేసి నివాళులర్పించారు. కార్యక్ర మంలో ఆర్‌వీఎల్‌ఎల్‌బీఎస్ సెంట్రల్ కమిటీ సభ్యుడు శెట్టి శివకుమార్, నాయకులు ఆనం దప్ప, విశ్వనాథ్, మహేశ్, రమేశ్, కిశోర్

పాత్రికల్లలో బసవేశ్వరుడి జయంతి వేడుకల్లో పాల్గొన్న వీరశైవలింగాయత్-లింగ బలిజ సంఘం సభ్యులు

ప్రాణం తీసిన నిర్లక్ష్యం

- స్విమ్మింగ్ పూల్‌లో మునిగి బాలుడి మృతి
- పాఠశాల యాజమాన్యంపై కేసు నమోదు

శివశౌర్యన్ (ఫైల్)

మొయినాబాద్, మే 10 : స్విమ్మింగ్ పూల్‌లో మునిగి ఓ బాలుడు మృతి చెందాడు. ఈ ఘటన శుక్రవారం మండల పరిధి లోని నాగిరెడ్డిగూడ రెవెన్యూ పరిధిలో జరిగింది. పాఠశాల యాజ మాన్యం నిర్లక్ష్యంతోనే తమ కొడుకు మృతి చెందాడని తల్లిదం డ్రులు ఆరోపిస్తున్నారు. ఇన్‌స్పెక్టర్ పవన్‌కుమార్ రెడ్డి తెలిపిన వివ రాలు.. నాగిరెడ్డి రెవెన్యూ పరిధిలోని సుజాత పబ్లిక్ పాఠశాల యాజమాన్యం సమ్మర్ క్యాంపు పేరుతో క్రికెట్, స్విమ్మింగ్, బాస్కెట్ బాల్, బాడ్మింటన్, ఫుట్‌బాల్ క్రీడలను ప్రాక్టీస్ చేయిస్తున్నారు. ఈ పాఠశాలలో సురంగల్ గ్రామానికి చెందిన గాండ్ల విక్రం చిన్న కుమారుడు శివశౌర్యన్ (5) యూకేజీ పూర్తి చేసి ఒకటో తరగతిలోకి ప్రవేశించనున్నాడు. శివశౌర్యన్ కూడా ప్రతి రోజూ బాడ్మింటన్ కోచిం గ్‌కు వెళ్తున్నాడు. శుక్రవారం బాడ్మింటన్ కోచ్ రాకపోవడంతో ఆ ప్రాక్టీస్‌కు వెళ్లిన పిల్లలను స్విమ్మింగ్ పూల్ వద్దకు తీసుకెళ్లారు. చిన్న పిల్లలు స్విమ్మింగ్ చేసే పూల్‌ను శుభ్రం చేస్తుండ డంతో పెద్ద వారు స్విమ్మింగ్ చేసే పూల్‌కు తీసుకెళ్లాలని పాఠశాల చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ చంద్రశేఖర్ స్విమ్మింగ్ కోచ్‌ను ఆదేశించారు. చిన్న పిల్లలు స్విమ్మింగ్ పూల్‌లోనికి దిగిన తర్వాత ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకపోవడంతో శివశౌర్యన్ లోతున్న ప్రాంతంలోకి వెళ్లి నీట మునిగాడు. గమనించిన కోచ్‌లు వెంటనే బాలుడిని బయటకు తీసి చికిత్స కోసం పాఠశాల యాజమాన్యం స్థానిక భాస్కర దవాఖానకు తరలించి, తండ్రి విక్రంకు 9.30 గంటలకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. తల్లిదండ్రులు వెంటనే అక్కడికి వెళ్లి చూడగా బాలుడు అపస్మారక స్థితిలో ఉండడంతో మెరుగైన చికిత్స కోసం నగరంలోని ఓ ప్రైవేట్ దవఖానకు తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి బాలుడు మృతి చెందాడని నిర్ధారించారు. నా కుమారుడిని బాడ్మిం టన్ కోచింగ్‌కు పంపించానని, స్విమ్మింగ్‌కు పంపలేదని, ఎలాంటి సమాచారం ఇవ్వకుండా స్విమ్మింగ్ పూల్‌లోకి దింపి నా కొడుకు ప్రాణాలు పోవడానికి పాఠశాల యాజమాన్య నిర్ల క్ష్యమే కారణమని విక్రం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పాఠశాల యాజమా న్యంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, బాలుడిని పోస్టుమార్టం నిమిత్తం చేవెళ్ల ప్రభుత్వ దవాఖాన మార్చురీకి తరలించామని సీఐ తెలిపారు.

బాత్‌రూమ్‌లో పడి వ్యక్తి మృతి

మొయినాబాద్, మే10 : బాత్‌రూమ్‌లో కాలు జారిపడి వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. మండల పరిధిలోని కేతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గౌండ్ల లక్ష్మయ్య(55) ఈ నెల 8వ తేదీన ఉదయం 8 గంటలకు బాత్‌రూమ్‌లో కాలు జారి పడ్డాడు. దీంతో అతడి తలకు తీవ్రమైన దెబ్బ తగలడంతో నగరంలోని ఉస్మానియా దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ ఈ నెల 9వ తేదీన రాత్రి 10.15 గంటలకు మృతి చెందాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

అబద్ధపు హామీలతో అధికారంలోకి కాంగ్రెస్

ప్రచారం చేస్తున్న డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, బీఆర్‌ఎస్ చేవెళ్ల అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కోడలు కాసాని మాధవి తదితరులు

చేవెళ్ల టౌన్, మే 10: కాంగ్రెస్ 420 హామీలతో అధికారంలోకి వచ్చిందని డీసీ ఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, బీఆర్‌ఎస్ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కోడలు మాధవి అన్నారు. శుక్రవారం మండ ల కేంద్రంలోని ఆయా కాలనీల్లో ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేయా లని వేడుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాల న్నారు. తెలంగాణ ప్రజల కోసం గొంతెత్తెది కేసీఆరే అని, తెలంగాణ హక్కులు కాపాడేది బీఆర్‌ఎస్ పార్టీనేనని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిం చాలన్నారు. కార్యక్రమంలో శేరి శివారెడ్డి, తోట చంద్రశేఖర్, బ్యాగరి నర్సింహులు, వెంకటేశ్, మహేశ్, కృష్ణ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే పేదలకు మేలు

- ఇంటింటి ప్రచారంలో గులాబీ శ్రేణులు
- ప్రచారానికి విశేష స్పందన



ఇబ్రహీంపట్నం రూరల్ : ఎలిమినేడు అనుబంధ గ్రామం మేటిళ్లలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ కృపేశ్, వైస్‌ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి తదితరులు

ఇబ్రహీంపట్నంమున్సిపాలిటీలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బీఆర్‌ఎస్ నాయకులు



యాచారం: నానక్‌నగర్‌లో ఉపాధి పనుల వద్ద ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

ఇబ్రహీంపట్నంరూరల్, మే 10 : బీఆర్‌ఎ స్‌తోనే పేద ప్రజలకు మేలు జరుగుతుందని ఎంపీపీ కృపేశ్, వైస్ ఎంపీపీ మంచిరెడ్డి వెంక టప్రతాప్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఎలిమినేడు అనుబంధ గ్రామమైన మేటిళ్లలో శుక్రవారం బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. బీఆర్‌ఎస్ పాలనలో నాటి ముఖ్య మంత్రి కేసీఆర్ రైతులను రాజులుగా మార్చా రని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో రైతులు, పేదప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాల న్నారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు నర్సింహ, నాయకులు రాంరెడ్డి, చంటి, బుగ్గ రాములు, పాండురంగారెడ్డి, మహేశ్, యాద గిరి, సురేశ్, విష్ణు, సంజీవ పాల్గొన్నారు.

నానక్‌నగర్‌లో ఇంటింటి ప్రచారం

యాచారం : లోక్‌సభ ఎన్నికల్లో భువన గిరి బీఆర్‌ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మండలంలోని నానక్‌నగర్ గ్రామంలో బీఆర్‌ఎస్ నాయకులు శుక్రవారం విస్తృతంగా ప్రచారం నిర్వహిం చారు. గ్రామంలో ఉపాధి పనులు నిర్వహి స్తున్న కూలీల వద్దకు వెళ్లి కారు గుర్తుకు ఓటేసి బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్ర మంలో బీఆర్‌ఎస్ బీసీ విభాగం మండల అధ్యక్షుడు రాజు, నాయకులు రామచం ద్రయ్య, నర్సింహ్మ, తదితరులన్నారు.

బీఆర్‌ఎస్‌ను గెలిపించాలి

ఇబ్రహీంపట్నం : బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తేనే అందరు సుభిక్షంగా ఉంటారని కౌన్సిలర్ నీలం శ్వేత బాలు, బీఆర్‌ఎస్ నాయకుడు ఖాజా అన్నారు. బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌కు మద్దతుగా శుక్రవారం ఇబ్ర హీంపట్నం మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ అభ్యర్థిని గెలిపిస్తేనే ఈ ప్రాంతం మరింత అభి వృద్ధి చెందుతుందని వారు తెలిపారు. మున్సి పాలిటీలోని పలు వార్డుల్లో బీఆర్‌ఎస్వీ నాయ కులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు కర్నె అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

మంచాల : బీఆర్‌ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను గెలిపిం చాలని శుక్రవారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ బడుగు బలహీన వర్గాలకు చెందిన క్యామ మల్లేశ్‌కు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్ర మంలో బీఆర్‌ఎస్ నాయకులు రాంరెడ్డి, చంద్రకాంత్, పద్మారెడ్డి, జంగయ్య, సతీశ్, ఫకీర, కుమార్, యాదయ్య పాల్గొన్నారు.

ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను గెలిపించాలి

ఆమనగల్లు మున్సిపాలిటీలో కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

ఆమనగల్లు, మే 10 : నాగర్‌కర్నూల్ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు మద్దతుగా మండలంలోని 13 గ్రామ పంచాయతీలతో పాటు ఆమనగల్లు మున్సిపాలిటీలోని 15 వార్డుల్లో బీఆర్‌ఎస్ శ్రేణులు శుక్రవారం ప్రచారం నిర్వహించారు. స్థానికుడు, ఉన్నత విద్యావంతుడైన మాజీ ఐపీఎస్ అధికారి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో ఎంపీటీసీ దోనాదుల కుమార్, మున్సిపల్ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్, కౌన్సిలర్లు కమఠం రాధమ్మ, మాజీ సర్పంచ్ కంబాలపల్లి సాలయ్య, మాజీ ఎంపీటీసీ జంగయ్య, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు ఎంగలి రఘు, సయ్యద్ ఖలీల్, కోట శ్రీనివాస్, కమఠం వెంకటయ్య, రూపం వెంకట్‌రెడ్డి , చంద్రూనాయక్, బాలరాజు, మహేశ్, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

మొయినాబాద్, మే10 : ఓటు హక్కు ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ గౌతం కమార్ అన్నారు. ఎన్ని కలకు సంబంధించి శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో సమీక్షా సమా వేశం నిర్వహించారు. ఓటరు తమ ఓటు హక్కును ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు సద్విని యోగం చేసుకోవాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో సంధ్య, ఎంపీవో వెంకటేశ్వర్ రెడ్డి, డీటీ వినోద్‌కుమార్, ఆర్‌ఐలు చంద్ర మోహన్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థికసాయం

అబ్దుల్లాపూర్‌మెట్, మే 10 : అబ్దుల్లా పూర్‌మెట్‌కు చెందిన షేక్ పర్వేజ్ (40) మంగళవారం విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. ఆయన భార్య పిల్లలు దిక్కుతో చని స్థితిలో రోడ్డున పడ్డారు. విషయం తెలుసుకున్న సురక్ష సేవా సంఘం సభ్యులు విరాళాలు సేకరించి శుక్రవారం ఆయన భార్యకు రూ.9వేలు అందజేశారు.

చేవెళ్ల గడ్డపై హ్యాట్రిక్ విజయం ఖాయం

- షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి



కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహిస్తున్న జడ్పీటీసీ అవినాశ్‌రెడ్డి తదితరులు

షాబాద్, మే 10: పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై మూడోసారి గులాబీ జెండా ఎగ రడం ఖాయమని జడ్పీటీసీ పట్నం అవినాశ్ రెడ్డి అన్నారు. శుక్రవారం షాబాద్ మండల పరిధిలోని ఉబ్బగుంట గ్రామంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేయాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గూడూరు నర్సింగ్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు నక్క శ్రీనివా స్‌గౌడ్, శేరిగూడెం వెంకటయ్య, పార్టీ నాయ కులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు నిర్భయంగా ఓటు వేయాలి

షాబాద్, మే 10: పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా ఓట్లు వేయాలని షాబాద్ సీఐ కాంతారెడ్డి అన్నారు. శుక్ర వారం సాయంత్రం షాబాద్, నాగరగూడ గ్రామాల్లో గుజరాత్ స్టేట్ ఆర్మీ పోలీసు, స్థానిక పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా సీఐ మాట్లా డుతూ...ప్రజలు ఎలాంటి భయభ్రాంతులకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియో గించుకోవాలని సూచించారు. ఎన్నికల్లో రాజ కీయ నాయకులు పోలీసులకు సహకరించా లన్నారు. ఎన్నికల చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. కార్యక్రమంలో ఎస్‌ఐలు మహేశ్వర్ రెడ్డి, నవీన్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

విఘాతం కలిగిస్తే చర్యలు

మొయినాబాద్ : పార్లమెంటు ఎన్నికల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని ఇన్‌స్పెక్టర్ పవన్‌కుమార్‌రెడ్డి అన్నారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో శ్రీరాంనగర్, హిమాయత్‌నగర్ గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఓటరు నేరుగా వెళ్లి ఓటు వేయడానికి పోలీస్ సిబ్బంది సహ కరిస్తారని చెప్పారు.

రైతులకు అండగా సహకార సంఘాలు

ఇబ్రహీంపట్నం, మే 10 : సహకార సంఘాలు రైతులకు అండగా ఉంటాయని ఉప్పరిగూడ సహకార సంఘం చైర్మన్ పాండురంగారెడ్డి అన్నారు. సహకార సంఘంలో సభ్యులుగా ఉన్న ముగ్గురు రైతులు దూస బీరప్ప, కందాడి యాదగిరిరెడ్డి, ఎంపల్ల సత్తిరెడ్డి మృతి చెందారు. వారి కుటుంబాలకు శుక్రవారం కుటుంబీకులకు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్లు అశోక్, పుల్లయ్య, జంగయ్య, శ్రీనివాస్‌రెడ్డి, పోచమ్మ తదితరులున్నారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం

కడ్తాల్, మే 10 : ఆపదలో ఉన్న ప్రతి కార్యకర్తకు బీఆర్‌ఎస్ పార్టీకి అండగా ఉంటుందని ఎంపీటీసీల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి బొప్పిడి గోపాల్ అన్నారు. మండల పరిధిలోని రావిచేడ్ గ్రామంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకురాలు బక్క యాదమ్మ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎంపీటీసీ గోపాల్ స్థానిక నాయకులతో కలిసి బక్క యాదమ్మ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ తరఫున రూ.31,500 అందజేశారు. రావిచేడ్ గ్రామంలో యాదమ్మ, ఏక్వాయిపల్లి గ్రామంలో వడ్డే నారయ్య మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యులను జడ్పీటీసీ దశరథ్‌నాయక్ పరామర్శించి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు నుండి ఐదు వేల చొప్పున రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్‌గుప్తా, బీఆర్‌ఎస్ గ్రామాధ్యక్షుడు రమేశ్‌యాదవ్, మాజీ ఉప సర్పంచ్ వెంకటేశ్, మాజీ ఎంపీటీసీలు యాదయ్య, వసంత, నాయకులు వీరయ్య పాల్గొన్నారు.